# ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక

# సూర్య



♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం, 19 నవంబర్ 2023 8 పేజీలు


### మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో

# 2వ విడత ర్యాండమైజేషన్

## ■ఎన్నికల సాధారణ పరిశీలకులు బిశ్వజిత్ దత్తా


**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 18,సూర్య మేజర్ న్యూస్ :**

శాసనసభ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల 2వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందని ఎన్నికల సాధారణ పరిశీలకులు బిశ్వజిత్ దత్తా అన్నారు. శనివారం జిల్లాలోని 004 - మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, రాజస్వ మండల అధికారి రాములుతో కలిసి రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ల 2వ విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఈ.వి.ఎం. స్ట్రాంగ్ రూమ్ల వద్ద 24 గంటల పాటు బందోబస్తు ఉంటుందని, ప్రతి స్ట్రాంగ్ రూమ్కు డబుల్ లాక్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 004-మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల నిర్వహణ కొరకు 004-మంచిర్యాల నియోజకవర్గంలో 289 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖల సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, వెబ్ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం ద్వారా పూర్తి స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజును ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదనంగా అందుబాటులో ఉంచడం జరుగుతుందని, భారత ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు సంధ్యారాణి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# కిస్సా కుర్చీకా...?



⇨ చెన్నూర్‌లో చక్రం తిప్పేదెవరు...?

⇨ చెన్నూర్‌లో రసవత్తరంగా రాజకీయ సమీకరణాలు

⇨ పార్టీలు మారుతున్న నాయకులు

⇨ చేరికలతో గెలుపు ఎవరిదో...?

⇨ నువ్వా... నేనా...?

⇨ చెన్నూర్‌లో కాంగ్రెస్ వర్సెస్ కారు

⇨ ఎన్నికల సమరంలో ఎన్నో సిత్రాలు

2 లో

### ప్రశాంత వాతావవరణంలో

# ఎన్నికలను నిర్వహించాలి

### రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, రాష్ట్ర పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా






**ఆదిలాబాదు బ్యూరో,నవంబర్ 18,సూర్య మేజర్ న్యూస్:**

ప్రశాంత వాతావవరణంలో ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, రాష్ట్ర పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రాలు అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాదు, బోథ్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లపై అధికారులతో వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ పి.ఎస్, ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి, అధికారులు పరిశీలకులకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తూ, ఆదిలాబాదు నియోజకవర్గంలో 25 మంది, బోథ్ నియోజకవర్గంలో 10 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో ఉన్నట్లు తెలిపారు. అలాగే ఆదిలాబాదులో 2,40,326 ఓటర్లకు 290 పోలింగ్ కేంద్రాలు, బోథ్ లో 2,08,048 మంది ఓటర్లకు 302 పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. అందులో 80 సంవత్సరాలకు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 551, వైకల్యం కలిగిన దివ్యంగ ఓటర్లు 214 మంది ఇంటి నుండి ఓటు వేసేందుకు దరఖాస్తులు చేసుకున్నారని, ఈ మేరకు వారి ఇళ్ల వద్దకే బృందాలను పంపించి ఓటింగ్ లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 10 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేయనున్నామని, ఇప్పటికే ఈవీఎం లు, పోలింగ్ సిబ్బంది కేటాయింపులకు సంబంధించిన ర్యాండమైజేషన్ పూర్తయ్యిందని తెలిపారు. సువిధ యాప్ లో దరఖాస్తులను, సి-విజిల్ యాప్ లో ఫిర్యాదులను, ఎంసిఎంసి ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రకటనలకు సంబందించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర సాధారణ, పోలీస్ ప్రత్యేక పరిశీలకులు మాట్లాడుతూ, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు [illegible] వినియోగించుకుందుకు పోలింగ్ కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. ఎన్నికల నిబంధనలను పాటించాలని, ఎన్నికల కమిషన్ పాసులు కలిగి ఉన్న వారిని మినహాయించి, ఇతరులు ఎవరినీ పోలింగ్ కేంద్రంలోనికి అనుమతించకూడదని, బందోబస్తు విధులు నిర్వర్తించే సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించరాదని, పోలింగ్ స్టేషన్ల సమీపంలో ఓటర్లను ఒత్తిడి చేయకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద గట్టి నిఘాను ఏర్పాటు చేయాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించాలని తెలిపారు. ఈ సమీక్షసమావేశంలో అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్త, శ్యామలాదేవి, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, రిటర్నింగ్ అధికారులు చాహత్ బాజ్ పాయ్, స్రవంతి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




సూర్య

ఆదివారం,19 నవంబర్ 2023

# కిస్సా కుర్చీకా...?

- చెన్నూర్‌లో చక్రం తిప్పెదెవరు...?
- చెన్నూర్‌లో రసవత్తరంగా రాజకీయ సమీకరణాలు
- పార్టీలు మారుతున్న నాయకులు
- చేరికలతో గెలుపు ఎవరిదో...
- నువ్వా... నేనా...?
- చెన్నూర్‌లో కాంగ్రెస్ వర్సెస్ కారు
- ఎన్నికల సమరంలో ఎన్నో సిత్రాలు




**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్18,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణలో ఎన్నిక సందడి మొదలైనప్పటి నుండి రాజకీయ దుమారం పెద్ద ఎత్తున చెలరేగుతున్నది.మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్,బిఆర్ఎస్ ల మధ్య గట్టి పోటీ నెలకొన్నది.ప్రస్తుతం చెన్నూర్ నియోజకవర్గంలో చేరికల పర్వం రసవత్తరంగా కొనసాగుతున్నది.పగలు బిఆర్ఎస్ రాత్రి కాంగ్రెస్ అనే చందంగా పార్టీ చేరికల పర్వంతో నియోజకవర్గంలో సందడి చోటు చేసుకుంటున్నది.కొందరు లీడర్లు,ప్రజలు అటూ నుండి ఇటూ ఇటూ నుండి అటూ మారడంతో మారుతున్న నాయకుల తీనుపై చెన్నూర్ నియోజకవర్గ ప్రజలు పెదవి విరుస్తున్నారు.

**ఆఫర్లు,ప్యాకేజీలతో కొనుగోళ్ళు...**

చెన్నూర్ నియోజకవర్గంలో ఆఫర్లు,ప్యాకేజీల పర్వం కొనసాగుతున్నదని ప్రజలు బాహాటంగానే అనుకుంటున్నారు.కారణం కొందరు నాయకుకు గతంలో బిఆర్ఎస్ పని చేసిన వారు పార్టీని వీడి కాంగ్రెస్‌లో,కాంగ్రెస్‌లో ఉన్న వారు బిఆర్ఎస్‌లో చేరడంతో వీరికి కావాల్సిన ప్యాకేజీలు అందడంతోనే పార్టీలు మారుతున్నారనే ఊహాగానాలు జోరుగా కొనసాగుతున్నది.కాంగ్రెస్.బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపు కోసం పార్టీ ఫిరాంపులకు పాల్పపడుతున్నారనే అపవాదును మూట కట్టుకుంటున్నారు.నిలకడలేని నాయకులు రాజకీయ నాయకులకు అమ్ముడు పోయే వారిని నమ్మే పరిస్థతులలో ప్రజలు లేరని,వీరికి తగిన గుణ పాఠం చెబుతామంటున్న ప్రపజలు.

**చెన్నూర్‌లో నువ్వా...నేనా...?**

చెన్నూర్ నియోజకవర్గంలో హస్తం,కారు నువ్వా...నేనా... అనే రీతిలో రసవత్తరంగా పోరు కొనసాగుతున్నది. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని బిఆర్ఎస్‌లోకి,బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారిని కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతున్నది.దీనికి తోడు వంద కేసులు ఉన్న వ్యక్తికి వెయ్యి కోట్లు ఉన్న వ్యక్తికి మధ్య జరుగుతున్న పోరని బాల్క సుమన్ పలు సమావేశాలలో పేర్కోనడం,సూటు కేసులతో వచ్చి నియోజకవర్గంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పపడుతున్నారనే ఆరోపణలు సైతం చేస్తున్నారు.అదే తరహాలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న గడ్డం వివేక్ అదే తరహాలో అవినీతి సొమ్ముతో అందలం ఎక్కాలనే ఆలోచన లేదని,వ్యాపారం ద్వారా సంపాదించిన దానితో నిజాయితీగా ఉన్నమని,ప్రజల విశ్వాసం మేరకు నియోజకవర్గంలో తిరుగుతున్నామే తప్పా,ఎలాంటి ప్రలోభాలకు పాల్పపడడంలదని పేర్కోంటున్నారు.

**పార్టీ మారిన నాయకులతో ఓట్లు పడేనా...?**

కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశించిన బొడ జనార్ధన్ మందమర్రిలో జరగిన కేసిఆర్ బహిరంగ సభలో అదినేత సమక్షంలో గులాబి కండువాను కప్పుకొన్నారు.తెలుగుదేశం పార్టీ ఏర్పాటు అనంతరం చెన్నూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా నాలుగు పర్యాయాలు గెలుపొందడమే కాకుండా మంత్రిగా,ఆర్టీసి చైర్మన్‌గా సైతం కొనసాగారు.తదనంతరం రాజకీయ పరిణామాల నేపద్యంలో పలుమారులు పార్టీలు మారుతున్నప్పటికి ఫలితం మాత్రము దక్కలేదు.ఇలా పలు మారులు పార్టీలు మారే వ్యక్తిని మరోసారి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానం పలికితే గోడ మీది పిల్లిలా పార్టీలు మారే వ్యక్తిని ప్రజలు నమ్మి ఓట్లు పదుతాయా అనే సందేహాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.నాలుగు సార్లు గెలుపొంది నియోజకవర్గం ప్రజల అభివృద్ధికి పాటు పడిన దాఖాలాలు లేవని,నియోజకవర్గం ప్రజల సమస్యలను కానీ,గోదును కానీ పట్టించుకున్న పాపానపోని వ్యక్తి వల్ల బిఆర్ఎస్‌కు ఏపాటి లబ్ది చేకూరుతుందో చేర్చుకున్న వారికే తెలియాలి.

**ఇంటికి పంపుడే అన్న వారే ఆప్తులా...**



మందమర్రిలో జరిగిన బహిరంగ సభలో కేసిఆర్ సమక్షంలో చేరుతున్న దృశ్యం( ఫైల్ ఫోటో)


చెన్నూర్ నియోజకవర్గంలో ఎన్నిక సమరం ఆరంభమైనప్పటి నుండి కాంగ్రెస్ ఆశవాహుడిగా నియోజకవర్గంలో ప్రచారాన్ని కొనసాగించిన వ్యక్తే బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో నియోజకవర్గంలోని ప్రజలు వస్మయానికి గురయ్యారు.డాక్టర్ వృత్తికి రాజీనామా చేసి ప్రజల శ్రేయస్సు కోసం రాజకీయాలోకి వచ్చానని,బాల్క సుమన్ అరచకాల నుండి ప్రజలను విముక్తి చేయడానికి కంకణం కట్టుకున్నానని నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేయడమే కాకుండా బాల్క సుమన్‌ను ఇంటికి పంపే వరకు పోరాడుతానని ప్రచారం చేసిన వ్యక్తి అదే వ్యక్తి దగ్గర చేరడంతో ఇప్పటి వరకు తనతో తిరిగిన వారు అవాక్కవుతున్నారు.ఎన్నికేసులకైన వెనుకాడనని,గొంతు చించుకొని ప్రసంగాలు చేసిన వ్యక్తే అదే పార్టీలో చేరడంతో నియోజకవర్గం ప్రజలు వీరి మాటలను ఏమేరకు నమ్మి ఓట్లు వేస్తారో వేచి చూడాల్సిందే....!

## బిజెపికి మైనారిటీలు ఆదివాసీలు మాల కులస్తులు దూరం

### -మూడు వర్గాలుగా చీలిన బిసిలు

**ఆదిలాబాదు బ్యూరో/ఖానాపూర్,నవంబర్18,సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ నియోజకవర్గంలో బిజెపికి గడ్డు పరిస్థితులు దాపురించినవి.పట్టణ ప్రజలు బిజెపిని కొంతవరకు నమ్ముతున్నప్పటికీ, పల్లె ప్రజలు నమ్మడం లేదు. పల్లెలలో కాంగ్రెస్ ఎక్కువగా దూసుకుపోతుంది.క్రిస్టియన్ మైనార్టీ ఓట్లు పూర్తిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జాన్సన్ నాయకు వెళుతుండగా, ముస్లిం మైనార్టీ ఓట్లు బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు వెళుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి వెడ్మ బొజ్జు ఆదివాసి కావడంతో ఆదివాసీల ఓట్లు గంపగుత్తగా కాంగ్రెస్‌కు వెళుతున్నాయి. బిజెపి ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా స్పందించడంతో మాదిగలు బిజెపి వైపు మొగ్గు చూపుతుండగా,మాల కులస్తులు బిజెపికి పూర్తిగా దూరం అయినారు.బిజెపి బీసీ సీఎంను ప్రకటించినప్పటికీ బీసీల ఓట్లు మూడు పార్టీలకు వెళ్తున్నావి. బిజెపి బిఆర్ఎస్ రెండు ఒకటే అనే ప్రచారం జోరందుకోవడంతో నిరుద్యోగ యువత సైతం బిజెపిని నమ్మడం లేదు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును బిజెపికి వేస్తే మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని నిరుద్యోగులు బిజెపికి కాకుండా కాంగ్రెస్‌కు వేయాలనుకుంటున్నారు. ఇవన్నీ ఒక వైపు అయితే బిజెపి నుండి జాను బాయి బిఆర్ఎస్‌లో కలవడంతో ఆమెకు సంబంధించిన ఓట్లు బిఆర్ఎస్ కు వెళ్తున్నవి. జాను బాయి కి పెంబి, ఖానాపూర్, కడెం, దస్తురాబాద్ మండలాలపై మంచి పట్టు ఉండడంతో ఆమె ద్వారా వచ్చే ఓట్లు బిజెపికి మైనస్ అవుతున్నవి. బిజెపి ప్రచారంలో సైతం ముందంజలో లేదని నిఘా వర్గాల ద్వారా తెలిసింది. మంచి వాక్చాతుర్యం, వాగ్దాటి కలిగిన నాయకుడు బిజెపిలో లేకపోవడంతో బిజెపి ఉపన్యాసాలు చప్ప చప్పగా సాగుతున్నవి. బిజెపి అభ్యర్థి రమేష్ రాథోడ్ మూడుసార్లు ఓడిపోయినాను,ఒకసారి అవకాశం ఇవ్వండి అని చెబుతున్న ప్రజలు ఆయన వైపు మొగ్గు చూపడం లేదు. తెలంగాణ ఉద్యమంలో సైతం ఆయన తెలుగుదేశం పార్టీలో ఉండి ఉద్యమంలో పాల్గొనలేదు అనే అపవాదు మూటకటుకున్నాడు. ఓటమి దిశగా సాగుతున్న రాథోడ్ ప్రయాణం విజయం దిశగా సాగాలంటే మంచి వాక్చాతుర్యం, కేంద్ర ప్రభుత్వ పథకాలను మంచిగా వివరించే వక్తలు నియోజకవర్గంలో పర్యటించి బిజెపిని బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నిర్మల్ (నవంబర్ 18)సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ పట్టణంలోని ఇంద్రనగర్ 9వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సాయబ్ సింగ్, గురునామ్ సింగ్, తారసింగ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచాడి శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారికి సూచించారు.



## జాబ్ ట్రైనింగ్ సెంటర్ ని సందర్శించిన డిఐఈఓ

**ఖానాపూర్ నవంబర్ 18 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ క్రాప్ ప్రొడక్షన్, ఓఎ , ఈటి విద్యార్థులకు జాబ్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. ఈ ప్రోగ్రాంను అకస్మాత్తుగా జిల్లా డి ఐ ఈ ఓ జాదవ్ పరుశురాం తనిఖీ చేశారు.విద్యార్థిని విద్యార్థులకు వివిధ ప్రశ్నలు వేసి వారి ద్వారా జవాబులను రాబట్టారు. ఇలాంటి ట్రైనింగ్ ను ప్రతి విద్యార్థి తప్పకుండా వినియోగించుకోవాలని, ఉద్యోగ సమయంలో జాబ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ అందరు విద్యార్థులు కలిగి ఉండాలని సూచించారు. ఈ కోర్సుల ద్వారా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హమీద్, అధ్యాపకులు గడిపాలి సుభాష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం ఏ పార్టీకి మద్దతు తెలపడం లేదు -మని రామ్ సింగ్




**బెల్లంపల్లి నవంబర్ 18 సూర్య మేజర్ న్యూస్,**

బెల్లంపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ దాని అనుబంధ కార్మిక సంఘం టీఎన్టియుసి కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు టీఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి మణిరామ్ సింగ్ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గద్దల నారాయణ జిల్లా అధ్యక్షులు ఓ జీవరత్నం మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణలో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో టీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో గెలవలేమని కుయుక్తులు పని తెలుగుదేశం పార్టీ మద్దతుదారులను సానుభూతిపరులను తమ వైపు తిప్పుకోవాలని కుటిల బుద్ధితో నకిలీ లేక ను సృష్టించి తెలుగుదేశం పార్టీ శ్రేణులను టీఆర్ఎస్ కు మద్దతు ఇవ్వవలసిందిగా కోరినట్లు ఉన్నాయని విమర్శించారు దిశా పేపర్లో ప్రచురితమైన విధంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్లో పార్టీలో విలీనం అవుతున్నట్టుగా ప్రచారానికి పూనుకున్నారని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అర్ధరాత్రి రహస్యంగా మందనాలు జరిపినట్లు ప్రచారం చేస్తున్నారు ఈ వార్తలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు గా వారు తెలిపారు ఈ ఫోటోలకు బాధ్యులైన టీఆర్ఎస్ శ్రేణులను పాత్రధారులను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నికల సంఘాన్ని వారు డిమాండ్ చేశారు తెలంగాణ ప్రధానికం వాస్తవాన్ని గ్రహించి ఎన్నికల్లో తమ ఓట్లను వినియోగించుకోవాలని కోరారు అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధికారికంగా ఎక్కడ కూడా టీఆర్ఎస్కు మద్దతిస్తున్నట్లుగా తెలుపలేదని వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని అలాగే రేవంత్ రెడ్డి తో సమావేశం జరిగినట్టుగా ప్రచారం చేయడాన్ని కూడా వారు ఖండించారు గతంలో రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పటి ఫోటోను సేకరించి ఈ విధంగా దుష్ప్రచారం చేస్తున్నారని అలాగే పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి వచ్చిన సందర్భంగా అట్టి మీటింగ్లో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా పత్రికా ప్రకటన రావడం జరిగింది కాంగ్రెస్ పార్టీలో చేరినటువంటి మాజీ కౌన్సిలర్ కు తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఏనాడు గాని ప్రజల కార్మికుల సమస్యలపై స్పందించని వారు ఏనాడు కూడా తెలుగుదేశం పార్టీ ఆఫీసుకు రానటువంటి వారు వారి యొక్క స్థలంబన కోసం తెలుగుదేశం పార్టీ పేరు చెప్పుకోవడాన్ని వాడుకోవడం దుర్మార్గమైన చర్య అని బెల్లంపల్లి పట్టణ కమిటీ ఖండిస్తుంది ఈ సమావేశంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు టి మణిరామ్ సింగ్ నియోజకవర్గ ఇన్చార్జ్ గద్దల నారాయణ జిల్లా అధ్యక్షులు ఓ జీవరత్నం బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య కె నారాయణ రామగోని గంగాధర్ గౌడ్ ఎండి హసన్ ఎస్ శ్రీకాంత్ ఏ సదానందం కె సురేందర్ ఓ చంద్రశేఖర్ కాసర్ల వెంకటేష్ జె కర్నాకర్ లచ్చన్న పుల్లూరి పోశం ఏ శంకరయ్య భగవాన్ సింగ్ ఎస్. కె తాహెర్ గుర్రాల మహేష్ ఎం రాజయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు అస్వస్థత
## హైదరాబాదులో చికిత్స

**బెల్లంపల్లి నవంబర్ 18 సూర్య మేజర్ న్యూస్.**

బెల్లంపల్లి నియోజకవర్గం గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చాకెపల్లిలో హటాత్తుగా నొప్పి రావడంతో వెంటనే ఏరియా ఆసుపత్రికి చేరుకొని, టెస్టుల కొరకు మంచిర్యాల లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చారు నిన్న అనగా శుక్రవారం రాత్రి తీవ్ర నొప్పి తో ఇబ్బంది పండగా, వెంటనే హైదరాబాద్కు బయలుదేరి, ఉదయం యశోద ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న బెల్లంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య. ఎమ్మెల్యేకు కోలుకోవాలని ప్రార్థనలు చేస్తున్న బీఆర్ఎస్. నాయకులు.

## ఎన్నికలు శాంతియుత స్వేచ్ఛా వాతావరణంలో నిర్వహించేందుకు కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలి

### రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు అజయ్ నాయక్ (రిటైర్డ్ ఐఎఎస్),దీపక్ (ఐపిఎస్ రిటైర్డ్ )

**నిర్మల్ ప్రతినిధి,నవంబర్18,సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ, పూర్తి అవగాహనతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికల విధులను నిర్వర్తించాలని ,ఎన్నికలు శాంతియుత స్వేచ్ఛా వాతావరణంలో నిర్వహించేందుకు కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు. అజయ్ నాయక్ రిటైర్డ్ ఐఎఎస్, దీపక్ ఐపిఎస్ రిటైర్డ్ ఆన్నారు.శనివారం కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రాష్ట్ర పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పి ప్రవీణ్ కుమార్లతో కలిసి రిటర్నింగ్ అధికారులు,నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు అంశాల





పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పోలీస్,రెవెన్యూ,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో టీం వర్క్తో సమిష్టిగా ఎన్నికల కమీషన్ నియమావళి ప్రకారం నడుచుకోవాలని,శాంతియుత వ్వావరణంలో స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా ఉంచాలని ఆన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను వెంటనే గుర్తించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణలో భాగంగా నిర్వహించవలసిన కార్యకలాపాలపై పూర్తి అవగాహన ఉండాలని, ఈ.వీ.ఎంల నిర్వహణపై, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్, తదితర అంశాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణలోనూ ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. రిటర్నింగ్ అధికారి పరిధిలోగల అన్ని టీములకు వారికి కేటాయించిన విధులపై పూర్తి అవగాహన కల్పించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల (ఈవీఎంలు, వివి ప్యాట్ లను) పంపిణీ కేంద్రాల నుండి పోలింగ్ ముగిసిన తరువాత రిసెప్షన్ సెంటర్లకు జాగ్రత్తగా తీసుకువెళ్ళే విధంగా పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. సిబ్బందికి వాహనాలు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని, అవసరమైన త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఫర్నీచర్, టాయిలెట్స్ వసతులను పరిశీలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలోనూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిడబ్ల్యుడి, సీనియర్ సిటిజన్స్ కు ఫామ్ - 12 డి ఇవ్వాలన్నారు. ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పులను వంద శాతం పంపిణీ చేయాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియకు అవసరమైన ఆయా అన్ని పనులు ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని సూచించారు.ముందుగా ఎన్నికల ఏర్పాట్ల తీరు ను జిల్లా సమాచార ప్రక్రియను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, డిఎస్పీ గంగారెడ్డి, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రిటర్నింగ్ అధికారులు, పోలీస్ అధికారులు, రవాణా శాఖ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన మూడు నియోజక వర్గాల పరిశీలకులు

**నిర్మల్ ప్రతినిధి,నవంబర్18,సూర్య మేజర్ న్యూస్**

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన మూడు నియోజక వర్గాల పరిశీలకులు రవి రంజన్ కుమార్ విక్రమ్,కే.గోపాల కృష్ణ సాధారణ పరిశీలకులు, లక్ష్మణ్ నింబర్గి,శనివారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ కేంద్రాలను జిల్లా సాధారణ పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మూడు నియోజక వర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలలో చేస్తున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజక వర్గాల కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసిన గదులను పరిశీలించి తగు సూచనలు చేశారు.పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ, పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని




అవసరమైన చోట సీసీ కెమెరాలు, లైటింగ్, ఫాన్స్ ఏర్పాటు చేయాలని, బ్యారీకేడ్లు, పార్కింగ్ వసతులు కల్పించాలని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఆర్డీఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డా నేను నోరు విప్పితే మీరు బిస్తర్ సర్దుకోవాల్సిందే

## - అవినీతి పరుడెవరో తేల్చుకుందామా - బీజేపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బిడ్డా నేను నోరు విప్పితే మీరు బిస్తర్ సర్దుకోవాల్సిందేనని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ముస్లిం ఓట్ల కోసం సిగ్గులేకుండా టోపీ పెట్టుకుని మసీదుల్లోకి వెల్లి నమాజ్ చేస్తున్న గంగుల, కేసీఆర్ లు నిజమైన హిందువులైతే ఒవైసీ సోదరులను హనుమాన్ ఆలయానికి తీసుకొచ్చి స్వచ్ఛందంగా బొట్టుపెట్టుకుని హనుమాన్ చాలీసా చదివించే



దమ్ముందా?" అంటూ సవాల్ విసిరారు. తనను అవినీతిపరుడినంటూ గంగుల చేసిన ఆరోపణలపైనా బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. "బిడ్డా నన్ను అవినీతిపరుడని అంటున్నావ్ నేనెటువంటి వాడినో కరీంనర్ ప్రజలందరికీ తెలుసు. నేను కనుక నోరు విప్పితే నువ్వు, కేసీఆర్ బిస్తర్ సర్ధుకుని రాష్ట్రం విడిచిపోతారు జాగ్రత్త" అంటూ వార్నింగ్ ఇచ్చారు. "గంగుల కమలాకర్ నేను వందల కోట్లు సంపాదించానన్నవ్ కదా నీకు దమ్ముంటే నా ఆస్తిపాస్తులు, డబ్బుసంచులన్నీ చూపియ్.. అట్లాగే నాకున్న ఆస్తిపాస్తులన్నీ ప్రజల ముందుంచుతా నేను కోట్లు సంపాదించినట్లు నిరూపిస్తే అవన్నీ కరీంనగర్ ప్రజలకే రాసిస్తా అదే విధంగా అవినీతి, అక్రమాలతో నువ్వు సంపాదించిన ఆస్తిపాస్తులు, డబ్బు సంచుల వివరాలన్నీ నేను ప్రజల ముందుంచుతా కరీంనగర్ ప్రజలకు పంచి ఇచ్చేందుకు సిద్ధమా?" అంటూ సవాల్



విసిరారు. ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద బండి సంజయ్ మాట్లాడుతూ గంగుల కమలాకర్ నువ్వు కేసీఆర్ ను ఒప్పించి ఎన్ని నిధులు తీసుకొచ్చావో చెప్పు నేను కేంద్రంతో మాట్లాడి ఎన్ని నిధులు తీసుకొచ్చానో లెక్కాపత్రంతోసహా వివరించేందుకు సిద్ధం దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి భూకబ్జాదారుడు. ప్రజల గురించి అతనికి ఏం తెలుసు. కరీంనగర్ గురించి అవగాహనే లేని వ్యక్తికి ఓట్లేస్తే వృథా అయినట్లే మీ విలువైన ఓట్లను పువ్వు గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు.



# బహిరంగ సభ విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

## - ఎమ్మెల్యే రవిశంకర్

**సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి**

నియోజక వర్గంలో జరిగిన కెసిఆర్ బహిరంగ సభ విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే రవిశంకర్ కృతజ్ఞతలు తెలియజేశారు. గంగాధర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు మేడిపల్లి సత్యం ఆయనపై అసత్య ఆరోపణ చేస్తున్నాడని ఆయన ఆరోపించిన ఆరోపణలు గంగాధర చౌరస్తా వద్దకు వచ్చే నిరూపిస్తే తలనరుకుంటానని అన్నారు. పిచ్చిపిచ్చి ఆరోపణలు చేస్తే బాగుండదు అని మేడిపల్లి సత్యంపై అగ్రహారం వ్యక్తం చేశారు.

# యాభై క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత.

**సూర్య, ఇల్లంతకుంట**



మండల కేంద్ర పరిధిలోని కూనవేని పల్లే నుండీ అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి. సుధాకర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నతరుణంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై, సిబ్బందితో కలిసి వెళ్లగా అక్కడ వానారాసి శ్రీనివాస్ అనే వ్యక్తి ఒక ట్రాలీ ఆటోటిఏస్ 12%ఖణ% 1924 లో కొన్ని రేషన్ బియ్యం కలిగయుండి అతని ఇంటిలో మరికొన్ని మొత్తం 100 చిన్న సంచులలో దాదాపు 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం కలిగి ఉండడం తో అట్టి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లుచెప్పారు. వనరాసి శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి పేర్లు గోప్యంగా పెట్టనున్నట్లు తెలిపారు.

# బీడు భూములను సాగు భూములుగా తీర్చిదిద్దిన ఘనత కే సిఆర్‌దే

## బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మేడ

**సూర్య - కథలాపూర్**

బీడు భూములను సాగు భూములుగా తీర్చి దిద్దిన ఘనత కే సి ఆర్ ప్రభుత్వం కే దక్కుతుందని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి చల్మేడ లక్ష్మి నరసింహ రావు అన్నారు. శనివారం మండలంలోని పోసాని పేట, కథలాపూర్, సిరికొండ, పెగ్గెర్ల, ఊటుపల్లి , భూషణ్ రావు పేట, చింత కుంట, రాజారాం తండా లో ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు, రైతులకు అందిస్తున్న పథకాలను వివరించారు. అభివృద్ధి ని చూసి కారు గుర్తు కు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమ%శీ%లో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి-గణేష్, వైస్ ఎంపీపీ కిరణ్ రావు, పార్టీ



మండల అధ్యక్షుడు గడీల గంగ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండారపు సౌజన్య-గంగాధర్, వైస్ చైర్మన్ సోమ దేవేందర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ చుక్కా దేవరాజం, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేతిరెడ్డి మహిపాల్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు భూమా రెడ్డి, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఎం.జి రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు బొడ్డు బాలు, సర్పంచులు గాండ్ల వీణ-స్వామి, పిడుగు తిరుపతి రెడ్డి, మొలిగే శ్రీనివాస్,గజ్జెల స్వామి, లవుడ్యా సరిత-రవీందర్ నాయక్, ఎంపీటీసీలు మల్యాల రమేష్ గౌడ్, దొప్పల హైమవతి-జెలెందర్, కొండ ఆంజనేయులు, కో-అప్షన్ సభ్యుడు రఫీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కల్లెడ శంకర్, సీనియర్ నాయకులు చీటి విద్యాసాగర్ రావు, మహేందర్, మామిడిపల్లి రవి, మహిళ నాయకురాలు స్వప్న, ఓసి సెల్ అధ్యక్షుడు హరీష్ రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు నల్ల గంగాధర్ తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ సభ్యులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలలో భూపతిపూర్ విద్యార్థిని ప్రతిభ

**సూర్య,రాయికల్**

రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలలో రాయికల్ మండలంలోని భూపతిపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రతిభ చాటి తృతీయ స్థానం సాధించింది. సికింద్రాబాద్ లోని ఐ ఐ సి టి ఆడిటోరియంలో శనివారం జరిగిన రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలలో రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బొడ్డుపల్లి రక్షిత తృతీయ స్థానం సాధించి డాక్టర్ రామచంద్ర చేతుల మీదుగా బహుమతి అందుకున్నది. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జ్ఞాన్ ప్రతిష్ట , సిద్ధార్థ యోగ విద్యాలయం మరియు తెలంగాణ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో "మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర" అనే అంశంపై రాష్ట్రస్థాయిలో జరిగిన ఉపన్యాస పోటీలలో రక్షిత ప్రతిభ కనబరిచింది . తృతీయ స్థానంలో నిలిచిన రక్షితకు రూ .6000 నగదు ప్రశంస పత్రం ఇచ్చి సన్మానించారని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దాసరి రామస్వామి ,చిన్నయ్య తెలిపారు. ప్రతిభ కనబరిచిన రక్షితను జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి,మండల విద్యాధికారి గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు వి రమణి ,సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఎస్ఎంసి చైర్మన్ జక్కుల ప్రసాద్, ఉపాధ్యాయులు సామర్ల గంగాధర్,సిరిపురం మహేష్, సిద్దే గంగరాజం,బోలె చిన్నయ్య,తిరుమల ,శంకరయ్య, కార్తీక్,రాపర్తి నరసయ్య,పిటి బందెల శ్రీనివాస్ అభినందించారు.



# నిరుపేదల బాగోగులే బిఆర్ఎస్ లక్ష్యం

## - హుజురాబాద్ అభివృద్ధిపై కేసీఆర్ శ్రద్ధ - టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదల బాగోగులే లక్ష్యంగా బిఆర్ఎస్ పని చేస్తుందని సీఎం కేసీఆర్ అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయమనీ, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని దమ్మక్కపేట, ఇప్పల నర్సింగాపూర్, పెద్ద పాపయ్యపల్లి, చిన్న పాపయ్యపల్లి, కాట్రపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన విస్తృతంగా పర్యటించి ప్రసంగించారు. ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి మంత్రంగా బిఆర్ఎస్ పార్టీ పని చేస్తుందన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటు తో పాటు రైతుబంధు, రైతు భీమా పథకాలు అమలు చేస్తూ రైతుల గుండెల్లో గుడి కట్టుకున్న మహానీయుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణలో ఉన్న పేద ప్రజల బాగోగుల కోసం ఆలోచించి కొత్త మేనిఫెస్టో తయారు చేశారని, మేనిఫెస్టోలో సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 3000 రూపాయలు అందించడంతో పాటు ఆరోగ్యశ్రీని 15 లక్షల పెంచుతామని అన్నారు. దీంతో పాటు ప్రతి కుటుంబానికి కేసిఆర్ ధీమా ప్రతి ఇంటికి భీమా అనే పథకం తో 5 లక్షల ఉచిత భీమా అందించడంతో పాటు గ్యాస్ సిలిండర్ ని కూడా 400 కి ఇవ్వనున్నామన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి అన్నపూర్ణ పథకం ద్వారా సన్న బియ్యం కూడా అందించనున్నామన్నారు. ఉప ఎన్నికల సమయంలో సెంటిమెంటు డైలాగులతో నియోజకవర్గంలో ఓట్లు వేయించుకొని కనీసం గెలిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో ఒక్కసారైనా నియోజకవర్గానికి వచ్చి ప్రజల బాధలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత ఏడుసార్లు ఇక్కడి ఎమ్మెల్యే ఈటలకు అవకాశం కల్పించిన హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయాడని అన్నారు. ఏడుసార్లు అవకాశం ఇచ్చిన ఇక్కడి ఎమ్మెల్యే ఈటల చేయని అభివృద్ధిని ఒకే ఒక అవకాశం కల్పిస్తే చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఒకవేళ నేను చెప్పిన విధంగా అభివృద్ధి చేయకుంటే మళ్లీ మీ ముందుకు ఓట్ల కోసం రానని అన్నారు. మూడోసారి కూడా బిఆర్ఎస్ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దకు వెల్లి హుజురాబాద్ అభివృద్ధి కోసం 1000 కోట్లు తీసుకువచ్చి హుజురాబాద్ నియోజకవర్గం మరో సిద్ధిపేట తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మొత్తం బిఆర్ఎస్ తోనే సాధ్యమవుతుందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హుజురాబాద్ ను అద్భుతంగా చేస్తానని హామీ



ఇచ్చారు. కొత్త మండలాలతో పాటు 1000కోట్ల రూపాయలు కూడా అడిగితే ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. అనంతరం హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల ఇంచార్జ్, మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ పట్టుదల కలిగిన పాడి కౌశిక్ రెడ్డిని ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని, హుజురాబాద్ అభివృద్ధి తద్వారా జరుగుతుందని అన్నారు. పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఉంటూ ప్రజాసేవ చేసుకుంటున్నామని, ఒకసారి మా కష్టాన్ని కూడా గుర్తించాలని, దండం పెట్టి, కొంగు పట్టి అర్థిస్తున్న ఒక్క అవకాశం ఇవ్వాలంటూ ఆమె కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, రమణారెడ్డి, ఐలయ్య, రజిత, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## - వేములవాడ రూరల్ సిఐ కృష్ణ కుమార్ - కేంద్ర, జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

**సూర్య బోయిన్ పల్లి**

బోయిన్పల్లి మండలంలోని రామన్నపేట, రత్నంపేట, వరద వెల్లి, జగ్గారావుపేట గ్రామాలలో పోలీసులు శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సీఐ కృష్ణ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ కు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు



చేపడుతున్నామని అన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే ప్రతి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మద్యం,నగదు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమాలు ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల వేళ సోషల్ మీడియా వేదికగా వర్గాల మధ్య వ్యక్తుల మధ్య అల్లర్లు సృష్టించే వారిపై,సోషల్ మీడియాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్ట్ లు పెడితే పోస్ట్ చేసే వారిపై గ్రూప్ అడ్మిన్ లపై కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు అవుతాయన్నారు.
ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఎస్.ఐ శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, బి ఎస్ ఎఫ్, సిబ్బంది పాల్గొన్నారు.



## వాణీనికేతన్ హైస్కూల్ లో స్వయం పరిపాలనదినోత్సవ వేడుకలు

**సూర్య.ఇల్లంతకుంట**

మండలకేంద్రంలోని వాణీనికేతన్ హైస్కూల్ లో శనివారం స్వయం పరిపాలనదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలను భోదించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చల్మెడ

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన జేఏసీ అధ్యక్షుడు ఉప్పల ఆంజనేయులుతో పాటు గ్రామానికి చెందిన ఓద్యారపు శంకర్, దొబ్బల లక్ష్మణ్, ఊరడి కొమురయ్య, ఉప్పుల చిన్న ఆంజనేయులు, బొల్లు రాములు, దాది మల్లేశం బొడ్డు రమేష్ లు శనివారం బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, గ్రామ ఎంపిటిసి కాశవేణి మమత-మహేష్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దొబ్బల కాంతయ్య, ప్రధాన కార్యదర్శి కొరవేణి రవి, యూత్ అధ్యక్షులు మాసం బాబు ల ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి లక్ష్మీ నరసింహా రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో నూతనంగా చేరిన వారు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు చల్మెడ లక్ష్మీ నరసింహా రావు నాయకత్వంలోనే వేములవాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని భావించి, పార్టీలో చేరినట్లు తెలిపారు.

## ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా కొలిపాక స్వామి

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు వీణవంక మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీణవంక మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా కోర్కల్ గ్రామానికి చెందిన కొలిపాక స్వామి, ఉపాధ్యక్షుడిగా ఎలబాక గ్రామానికి చెందిన పోలు ఓదెలు, ప్రధాన కార్యదర్శి గా ఎలవేణ సమ్మయ్య, కార్యవర్గ సభ్యులు కొలిపాక నాగరాజు, పోలు ఐలయ్య, ఐలవేణి సదానందం, కొలిపాక కొమురయ్య, పోలు రాజు, మోటం వెంకటేష్, కొత్తపల్లి శంకర్, కలవేణి సమ్మయ్య, ఉప్పరవేణి ఓదేలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను అన్ని విధాల మేలు జరిగే విధంగా కుల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. సంఘ సభ్యులందరికీ అందుబాటులో ఉండి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. మా ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి, కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు.

## యారన్ సబ్సిడీని విడుదల చేయడాన్ని హర్షిస్తూ పాలాభిషేకం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సాధించుకున్న తెలంగాణలో మొట్టమొదటిసారిగా నేతన్నల వ్యక్తిగత రుణాలను మాఫీ చేసిన ఘనత కేసిఆర్, కేటీఆర్ దేనని బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పవర్లూమ్ కార్మికులకు 2021 సంవత్సరానికి సంబంధించిన యారన్ సబ్సిడీ డబ్బులను విడుదల చేయడాన్ని హర్షిస్తూ బిఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో కేసీఆర్,కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంగళ శ్రీనివాస్,అడ్డగట్ల మురళి మాట్లాడుతూ 2021 సంవత్సరానికి సంబంధించిన 10% బతుకమ్మ చీరల యారన్ సబ్సిడీ దాదాపు 5128 మంది నేత కార్మికుల ఖాతాల్లో దాదాపు 8 కోట్ల 77 లక్షల రూపాయలు జమ కావడం జరిగిందన్నారు.గత ప్రభుత్వాలు పవర్ లూం పరిశ్రమను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.దిక్కుతోచని పరిస్థితిలో సిరిసిల్లలో ఉపాధి లేక భీమండి, సోలాపూర్,బొంబాయి లాంటి ప్రదేశములకు భార్య పిల్లల్ని,కన్న తల్లిదండ్రులను వదిలిపెట్టి వెళ్లేవారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వమే నేరుగా ఆర్డర్లు సిరిసిల్లకు ఇచ్చి మెరుగైన కూలీ రావడంతో నేతన్నల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు.ఆకలి చావులు ఆత్మహత్యలు లేకుండా సిరిసిల్లను సిరుల ఖిల్లాగా మార్చిన ఘనత కేసీఆర్,కేటీఆర్ దేనని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో సిరిసిల్ల నుండి ఇతర ప్రదేశాలకు వలస వెళ్లేవారని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంగళ వెంకటేశం.మల్లేశం,శ్రీకాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

భారత రాజ్యాంగం కల్పించిన కోట హక్కుని సద్వినియోగం చేసుకోవాలని,దివ్యాంగులకి వయోవృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజ్యం వివరించారు. 21వ తారీకు నుండి 25 వరకు ఫామ్ 12 డి అప్లై చేసుకున్న దివ్యాంగులకు వయోవృద్ధులకు హోమ్ ఓటింగ్ కు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. దివ్యాంగుల ఇంటి వద్దకే పోలింగ్ సిబ్బంది వచ్చి రహస్య ఓటింగ్ పద్ధతిలో ఓటింగ్ నిర్వహించబడుతుందని ఆయన వివరించారు. దీనికి సంబంధించిన సమాచారము దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు అందరికీ బూత్ లెవెల్ ఆఫీసర్స్ ద్వారా పంపించడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్స్ రాంపులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి దివ్యాంగులు మరియు అభివృద్ధిలో కోసం శ్రీమతి సుచరిత మరియు ఓల్డ్ ఏజ్ హోమ్ సిబ్బంది, డి హబ్ సిబ్బంది, సఖి సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్ పాల్గొన్నారు.








## బిఆర్ఎస్ లో చేరిన బిజెపి శ్రేణులు

### -గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కొనరావుపేట మండలానికి చెందిన బిజెపి ఓబీసీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు.శనివారం సిరిసిల్లలోని బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు వారిని బీ ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి వినోద్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.కోనరావుపేట మండలం మల్కపేట, ధర్మారం, నాగారం, కొలనూరు గ్రామాలకు చెందిన బిజెపి ఓబీసీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు.బిజెపి ఓబీసీ జిల్లా కార్యదర్శి ఒగ్గు ప్రభాకర్, నాయకులు మిర్యాల్ కర్ హరీష్, జవ్వాది అరవింద్, ఉరడి ఆనంద్ తదితరులు బి ఆర్ ఎస్ లో చేరిన వారిలో ఉన్నారు.



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

పండిత్ జవహర్లాల్ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 50 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాల్గొనడం జరిగింది. ఇందులో కరెస్పాండెంట్ గా వి.రుషి మణిదీప్, ప్రిన్సిపాల్ గా బి.వర్షిని,అకౌంటెంట్ గా ఏ .శ్రీజ,ఇతరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కరెస్పాండెంట్ నాగుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకైనా గురువు స్థానాన్ని ఈరోజు విద్యార్థులు చేపడుతూ స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల విధులను ఘనంగా నిర్వహించారు.దీనివలన విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తిపై గౌరవ%శీ% సామాజిక బాధ్యత విలువలతో కూడిన విద్యను పెద్దలయెడ గౌరవముతో చక్కని క్రమశిక్షణ నేర్చుకోవడానికి ఈ బాలల దినోత్సవం ఎంతో గాను తోడ్పడుతుందని అన్నారు.

## కేటీఆర్ గెలుపు కోసం మున్సిపల్ చైర్మన్ ప్రచారం ప్రచారం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ గెలుపు కోసం సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. టిఆర్ఎస్ మేనిఫెస్టో తో ఇంటింటికి తిరిగి కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ క్షేత్రస్థాయిలో పర్యటించారు. సిరిసిల్ల అభివృద్ధి కొనసాగాలంటే అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే మంత్రి కేటీఆర్ భారీ మెజారిటీతో గెలిపించడం మన అందరి బాధ్యతల్ని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు మెరుగు శేఖర్, శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం ధర్మకర్త దూస ఈశ్వరి, విశ్వనాథ స్వామి దేవాలయం ధర్మకర్త గోషిక శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ.వి.యం.కమిషనింగ్ పై సెక్టార్ అధికారులకు శిక్షణ





**నిర్మల్ ప్రతినిధి,నవంబర్18,సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ సమావేశం మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ వి.యం.కమిషనింగ్ పై సెక్టార్ అధికారులకు శిక్షణ కార్యక్రమంను జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించి మాట్లాడారు. సెక్టార్ అధికారులు ఈ శిక్షణలో చెప్పిన అంశాలను అవగాహన చేసుకొని ఎన్నికలు ప్రశాంతంగా జరుగునట్లు చూడాలని తెలియజేశారు.మూడు అసెంబ్లీ నియోజక వర్గాల సెక్టార్ అధికారులకు జరిగిన ఈ శిక్షణలో బ్యాలట్ యూనిట్ ,కంట్రోల్ యూనిట్ల పై పూర్తి స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లు బచ్చు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి , వేణుగోపాల్లు మాదిరిగా చూయిస్తూ , వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మొత్తం 91 మంది సెక్టార్ అధికారులు హాజరు కావడం జరిగింది.అంతకుముందు పవర్ పాయింట్ ప్రాజెక్ట్ ద్వారా అవగాహన కల్పించారు.అధికారులు ట్రైనర్లు చెప్పినవి శ్రద్ధగా విని ప్రతీ విషయం పై అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా నోడల్ అధికారి, జిల్లా విద్యాశాఖాధీకారి డా. ఏ. రవీందర్ , సమన్వయ కర్త లింబాద్రి , అధికారుల, తదితరులు పాల్గొన్నారు.

## ప్రలోభాలకు ఓటర్ గురి కావద్ధని లఘు చిత్రం ప్రారంభం

**-చిత్ర దర్శకుడు సునార్కర్.రాంబాబు**



**మందమర్రి టౌన్, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్.**

రాజకీయ నాయకుల ప్రలోభాలకు ఓటర్లు లొంగకుండా ఉండాలనే సందేశంతో కూడిన ఓటర్ చంద్రయ్య, నాయకుడు రెండు లఘు చిత్రాలను నిర్మిస్తున్నామని దర్శకుడు సునార్కర్.రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఏబి ఎంటర్టైన్మెంట్స్ మ్యూజిక్, మూవీ సంస్థ వారు నిర్మిస్తున్న లఘు హిత్రంలో ప్రధాన పాత్రగా ఉదారి.చంద్రమోహన్ గౌడ్ నటిస్తున్నారని, ఈ లఘు చిత్ర షూటింగ్ మందమర్రి ప్రాంతం లోని ఎర్రగుంటపల్లి, ఊరు మందమర్రి పరిసర ప్రాంతాలలో స్థానిక కళాకారులను ఇందులో పరిచయం చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో స్థానిక కళాకారులను ప్రోత్సహించేందుకు మరిన్ని లఘు చిత్రాలను నిర్మిస్తామని సునార్కర్ రాంబాబు తెలిపారు. ఈ లఘు చిత్రంలో నాగరాజు, దుర్గ ప్రసాద్, రూప, వెంకటేష్, మల్లేష్, కెమెరా మ్యాన్ సూర్య సురేష్, మేకప్ గడ్డం.మానస తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి



**-డీఎస్పీ వెంకటరమణ**

**వాంకిడి ,నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని డీఎస్పీ వెంకటరమణ అన్నారు. శనివారం మండలంలోని ఖమాన.వెల్గి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను వాంకిడి సీఐ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఆయా కేంద్రాల పరిసర ప్రజలకు ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఎలాంటి అసాంఘిక చర్యలు చేపట్టకుండా ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఆవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల భారీ బందోబస్తు చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాగర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**-వివేక్ వెంకటస్వామి సతీమణి గడ్డం సరోజ**

**రామకృష్ణాపూర్, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1, 2,13 వ వార్డులలో చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి సతీమణి గడ్డం సరోజ, నల్లాల భాగ్యలక్ష్మి లు శనివారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చి తొమ్మిది సంవత్సరాల గడిచిన చెన్నూరు నియోజకవర్గం లోని మందమర్రి, రామకృష్ణాపూర్ లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. బాల్క సుమన్ చెన్నూరు నియోజకవర్గంలో రాక్షస పాలన చేశారని అన్నారు. బంగారు తెలంగాణ చేస్తామని అప్పుల తెలంగాణ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికేతరుడైన బాల్క సుమన్ చెన్నూర్ నియోజకవర్గానికి వచ్చి ఇసుకతో కోట్ల రూపాయలు సంపాదించారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ నెల 30 తారీఖున జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గడ్డం వివేకానందని గెలిపించాలని కోరారు.ఈ కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్ అజీజ్, గోపతి రాజయ్య, సత్యపాల్, ఎర్రబెల్లి రాజేష్, మార పెల్లి రాజయ్య, కాంగ్రెస్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆడపిల్లలకు రక్షణలేదు ..ప్రశ్నించేవారిని సంపుతున్నారు

**-నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే కెసిఆర్ ఉద్యోగం ఊడగొట్టాలి**

**-తెలంగాణ నిరుద్యోగ రక్షణ జేఏసీ**

**మంచిర్యాల,నవంబర్18,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణలేదని,ప్రశ్నించేవారిని సంపుతున్నారని,నిరుద్యోగుల ఉద్యోగాలు రావాలంటే, కెసిఆర్ ఉద్యోగం పోవాలని,ఈ కెసిఆర్ కుటుంబం, గ్రూప్ వన్, గ్రూప్ 2, గ్రూపు 4 లాంటి పరీక్షలకు సరిగ్గా నిర్వహించకుండా వారికి నచ్చిన వారికి పరీక్ష పత్రాలను అమ్ముకుంటున్నారని తెలంగాణ నిరుద్యోగ రక్షణ జేఏసీ సభ్యుడు మహిపాల్ యాదవ్ ఆరోపించారు.శనివారం పట్టణంలో నిరుద్యోగులతో కలిసి ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో 30 వేలకు పైగా టీచర్ ఉద్యోగాలు వుంటే కేవలం 5 వేల ఉద్యోగాలు ప్రకటించడం అందులో 1500లకు పైగా ఉర్దూ మీడియం ప్రకటించడం వల్ల టీచర్ అభ్యర్థుల, కొత్త రూల్స్ కొత్త జీవోల వల్ల పోలీస్ అభ్యర్థులు ఏడుస్తున్నారు.కెసిఆర్ నిరుద్యోగభృతి ఇస్తా అని ఇవ్వలేదు. ప్రభుత్వ విద్యా, వైద్య వ్యవస్థలను సర్వనాశనం చేసిండు.అసెంబ్లీలో సీఎం కేసీఆర్ చెప్పిన మాటలు అమలు చేయడం లేదు. నిరుద్యోగులను అప్పుల పాలు చేసిండు,పండగలకు ఇంటికి వెల్లలేని పరిస్థితి, రోడ్లమీద 5 రూపాయల భోజనం, గణపతుల దగ్గర, దుర్గామాత మండపాల దగ్గర ఎవరైన అన్నదానం చేస్తే అక్కడ భోజనం చేస్తున్నారు.నిరుద్యోగులు రెండు రకాలు ,పెండ్లి అయిన నిరుద్యోగులు, పెండ్లి కాని నిరుద్యోగులు.పెండ్లి అయిన నిరుద్యోగులు వారి కుటుంబాన్ని పోషించడం కష్టంగా వుంది. అప్పులు చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇంట్లో గొడవలు అవుతున్నాయి ఇంకొందరికి ఉద్యోగం లేకపోవడం వలన పెండ్లి కావడం లేదు.ఆడపిల్లలను ఇవ్వడం లేదు అదేవిధంగా అమ్మాయిలకు వయస్సు పెరగడం వల్ల అబ్బాయిలు దొరకడం లేదు, ఇలా చెప్పకుంటూ పోతే నిరుద్యోగులు బాదలు ఏన్నో వున్నాయి,వీటన్నింటికి కారణం. కెసిఆర్ కుటుంబం కాబట్టి తెలంగాణ నిరుద్యోగ రక్షణ జేఏసీ ఏర్పాటు చేసాము. 100 కోట్ల కన్నా, 100 కిలోలబంగారం కన్నా ఒక తల్లికి ఒక తండ్రికి తన కూతురు తన కొడుకు ప్రాణం ముఖ్యం కాబట్టి ఎవరు ఆత్మ హత్యలు చేసుకోవద్దు.కెసిఆర్ కుటుంబం గంజాయి, బెల్టు షాపులు, పోటీపరిక్ష పత్రాలు, భూములు, ఇసుక, గుట్కా అమ్ముకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లు ఖర్చుపెట్టి కట్టి లక్ష ఎకరాలకు కూడ నీరు ఇవ్వలేని పరిస్థితిగా ఉంది.. అంటే 1 ఎకరాకి 1 కోటి రూలకంటే ఎక్కువ ఖర్చు చేస్తున్నారని, మేడి గడ్డ బ్యారేజ్ కుంగిపోయింది,బాహుబలి మోటార్లు మునిగి పోయాయి.వీటన్నిటికి కారణం కెసిఆర్ కుటుంబం.తెలంగాణ సమాజాన్ని సర్వనాశనం చేస్తున్నారు.ఆడపిల్లలకు రక్షణ లేదు.కెసిఆర్ కుటుంబం పార్టీని ఖచ్చితంగా ఓడించగలరు అని కోరారు. నిరుద్యోగులంతా కేసీఆర్ని గద్దె దించాలంటే మీ నియోజకవర్గంలో ఎవరికైతే కారు గుర్తును ఓడించే శక్తి వుంటుందో వారికి మాత్రమే ఓటు వేయాలని,ఓటును చీల్చకండి,కె.సి.ఆర్. ఫ్యామిలీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి మీరు ఎవరికైతే ఓటు వేస్తారో వారు మాత్రమే గెలుపొందేలా చూడాలి.ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగిన తప్పిదం మళ్లీ జరగకూడదు. ఓట్లు చీల్చడం వల్ల నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలిచింది.బిజెపి, కాంగ్రెస్, బి.ఎస్.పి, డి.ఎస్.పి,ప్రజాశాంతి,జనసేన, వైఎస్ఆర్సిపి,టి జె ఎస్ మిగితా పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నా మీ పార్టీ ఓడిపోయే అవకాశం వుంటే అప్పుడు ఆ నియోజకవర్గంలో కెసిఆర్ బి ఆర్ ఎస్ పార్టీని ఓడించే శక్తి వున్న వారికి మీరు ఓటు వేసి కెసిఆర్ ని ఓడించగలరని విన్నపించారు.తర్వాత 5 సంవత్సరాలు కెసిఆర్ కుటుంబాన్ని ని భరించడం కష్టం.మన రాష్ట్రాన్ని మనమే కాపాడుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి అడ్వకేట్ శరత్ కుమార్, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

